కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న యాదగిరిగుట్ట ఆలయ ప్రతినిధి బృందం

యాదగిరిగుట్టకు రండి

- విమాన గోపుర మహా కుంభాభిషేకానికి హాజరుకండి
- బ్రహ్మోత్సవాలకూ తప్పక రావాలి
- కేసీఆర్‌ను ఆహ్వానించిన ఆలయ ప్రతినిధి బృందం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన స్వర్ణ విమాన గోపురానికి ఈ నెల 23న మహా కుంభాభిషేకం జరుగనున్నది. ఈ కార్యక్రమానికి రావాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ కర్త, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఆలయ పూజారులు ఆహ్వానించారు. అలాగే మార్చి 1వ తేదీ నుంచి 11వరకు జరిగే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా కేసీఆర్‌ను కోరారు. యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ కార్యనిర్వహణ అధికారులతో కూడిన బృందం శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రాలతో కేసీఆర్‌కు ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరాచార్యులు, ముఖ్య అర్చకులు నరసింహమూర్తి, కిరణ్ కుమారాచార్యులు, భాస్కర్, రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

దమ్ముంటే పీఎంవో ఎదుట ధర్నా చెయ్.. రేవంత్

- జలవివాద పరిష్కారానికి ఒక్క అడుగైనా వేయవేం
- సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్

వనపర్తి, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : 'ఏపీ-తెలంగాణ మధ్య ఉన్న జల వివాదాన్ని మోదీ సర్కారు నాన్చుతోందని.. నీకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రధాన మంత్రి కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపునివ్వాలి' అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యతగల ప్రతిపక్షంగా బీఆర్ఎస్‌తోపాటు ఇతర పార్టీల నేతలు కూడా ఆ ధర్నాలో పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. నదీ జలాల్లో నీటి వాటా తేల్చాలని, రెండు రాష్ట్రాల నీటి వినియోగానికి చట్టబద్ధత కల్పించాలని దశాబ్ద కాలంగా మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. మోదీ ప్రభుత్వంపై యుద్ధం అంటూ ప్రగల్భాలు పలికే సీఎం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నలుగుతున్న జల సమస్యను ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. రాజ్‌భవన్ ఎదుట ధర్నాలు చేపట్టి రాజకీయ డ్రామాలకు తెరలేపారని, శాశ్వత నదీజలాల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయడం లేదని విమర్శించారు. తాము అనేక దఫాలు కలవడం, వినతి పత్రాలు ఇవ్వడం వంటి చేశామని గుర్తుచేశారు. అయినా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఇంతలా తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా ఒక్కరోజైనా కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పీఎంను అడగడం లేదని ధ్వజమెత్తారు. ఈ ఏడాది వానకాలం సీజన్ నుంచి ఇప్పటి వరకు ఏపీ 660 టీఎంసీల నీటిని వాడుకున్నదని తెలిపారు. రోజూ పది వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ నుంచి తరలిస్తుంటే రేవంత్‌రెడ్డికి ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. తెలంగాణకు దక్కాల్సిన నీటిని అక్రమంగా వాడుతున్నా ఏపీ చర్యలపై మాట్లాడమంటే గత ప్రభుత్వం అంటూ పసలేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 30 దఫాలకుపైగా సీఎం ఢిల్లీ వెళ్లారే తప్ప ఒక్క పని కూడా సాధించలేదని ఎద్దేవా చేశారు.

సీడబ్ల్యూసీ చైర్మన్‌ను సన్మానించిన ఇంజినీర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి21 (నమస్తే తెలంగాణ): కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ ముఖేశ్‌కుమార్ సిన్హాను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) ఇంజినీర్లు, సాగునీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఘనంగా సన్మానించారు. మొన్నటి వరకు జీఆర్ఎంబీ చైర్మన్‌గా పనిచేసిన ముఖేశ్‌కుమార్‌కు సీడబ్ల్యూసీ చైర్మన్‌గా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జీఆర్ఎంబీ చైర్మన్ ఏకే ప్రధాన్, బోర్డు మెంబర్ సెక్రటరీ అజగేషన్, బోర్డు ఇంజినీర్లు ప్రసాద్, శ్రీనివాస్, సురేశ్ తదితరులు ముఖేశ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. అలాగే సాగునీటిపారుదల శాఖ ఈఎన్సీ అనిల్‌కుమార్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్, విజయ్ భాస్కర్, అజ్మల్‌ఖాన్, సుబ్రహ్మణ్య ప్రసాద్, నానక్‌రాం, ఆకేళ్ల సురేశ్ తదితరులు ముఖేశ్‌కుమార్‌ను కలిసి సన్మానించారు.

ఏపీ నీళ్లు దోచుకెళ్తుంటే ఏం చేస్తున్నారు?

- అడ్డుకోకుండా చోద్యం చూస్తున్న సర్కారు
- అబద్ధాలతో పబ్బం గడుపుతున్న ముఖ్యమంత్రి
- కేసీఆర్‌తో బతుకుదెరువు.. కాంగ్రెస్‌తో బర్బాద్
- ప్రభుత్వం మేల్కొనకుంటే రైతుల తిరుగుబాటు తప్పదు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫైర్

శుక్రవారం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తేతెలంగాణ): 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి నీళ్లను దోచుకెళ్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? కనీసం కేఆర్ఎంబీకైనా ఫిర్యాదు చేశారా? 30 సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారా..' అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వీ శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎగువన కర్ణాటక చెక్‌డ్యాంలు కడుతున్నా.. ఆంధ్రప్రదేశ్ నీళ్లు తరలిస్తున్నా పట్టించుకోవడం లేదని, చేతగాని కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తున్నదని నిప్పులు చెరిగారు. నిత్యం అబద్ధాలతో పబ్బం గడుపుతున్న ముఖ్యమంత్రి తన 14 నెలల పాలనలో ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అని నిలదీశారు. పదేండ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన కేసీఆర్‌ను బద్నాం చేయడం తప్ప సాధించిందేమీ లేదని విరుచుకుపడ్డారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీటి కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. పాలమూరు నుంచి సీఎం అయితే జిల్లా దశ మారుతుందని అనుకున్నామని, కానీ మళ్లీ పాతరోజులు వస్తాయనుకోలేదని ఎద్దేవా చేశారు. చివరి దశలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకొనే నాథుడే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వట్టెం పంప్‌హౌస్ మునిగిపోతే ఎందుకు మరమ్మతు చేయించడం లేదని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌ను తిడితే నీళ్లు రావు: ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు బీఆర్ఎస్‌ను తిడితే ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి చురకలంటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని సూచించారు. రాజకీయాలను పక్కనబెట్టి కృష్ణా జలాలను కాపాడుకొనేందుకు పోరాటం చేయాలని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన పనులనైనా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ పాలనలోనే పాలమూరుకు న్యాయం: మాజీ ఎమ్మెల్యే అంజయ్య

కేసీఆర్ హయాంలోనే పాలమూరు జిల్లాకు న్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య తెలిపారు. రాజోలిబండ ద్వారా జిల్లా రైతాంగానికి నీరందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకు కూడా ఈ విషయం తెలుసన్నారు. రాజకీయ కారణాలతో కేసీఆర్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని తెలిపారు.

20 లక్షల ఎకరాల్లో పంటలెట్ల పండినయ్..

లక్ష కోట్లు కూడా వెచ్చించని కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేసీఆర్ కుటుంబం లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డదని కాంగ్రెస్ మంత్రులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వారి ఆరోపణలు నిజమైతే గతేడాది 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎలా పండాయని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి ప్రాజెక్టు పేరిట కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చి కాంగ్రెస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో ప్రజలకు బతుకుదెరువు ఉంటే కాంగ్రెస్‌తో బర్బాద్ అయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

నీళ్లు లేవు.. పంటలు వేయొద్దు!

- యాసంగి సాగు మధ్యలో చేతులెత్తేసిన సర్కారు
- ఫిబ్రవరిలోనే ఎండుతున్న పంటలు
- అదనంగా వరి సాగు మానుకోండి
- అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టొద్దు
- రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వరిపంట పొట్ట దశలో ఉన్నది.. మొక్కజొన్న పంటచేలలో గింజ పాలు పోసుకుంటున్నది.. రాష్ట్రవ్యాప్తంగా 50.65 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు.. కొన్ని జిల్లాల్లో పైరు ఎదుగుతున్నది.. ఈ దశలో సీజన్ మధ్యలోనే పంటలసాగుపై రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. వరిసాగు చేయవద్దని ప్రకటించింది. ఈ విషయాన్ని ఏకంగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా విలేకరుల ముందుకొచ్చి చెప్పడంపై రైతుల్లో ఆందోళన నెలకొన్నది. సాధారణంగా మార్చి తర్వాతే ఎండలు ముదురుతాయని, ఈ ఏడాది ఆ పరిస్థితికి భిన్నంగా ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయని ఈ సందర్భంగా కోదండరెడ్డి చెప్పుకొచ్చారు. ఎండ దెబ్బతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని, నీళ్లుంటేనే పంటలు వేసుకోవాలని, నీళ్లు లేనప్పుడు వరి వేయడం వలన ప్రయోజనం ఉండదని చెప్పారు. పంటలపై పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోవద్దని సూచించారు. ముఖ్యంగా బోర్లు వేసి అప్పుల పాలు కావొద్దని, సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి చేయాల్సింది మొత్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎండల తీవ్రతతో పంటలు ఎండిపోతున్నాయని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్టు తమ కమిషన్ దృష్టికి వచ్చిందని వివరించారు. ఉన్న పంటలను కాపాడుకుంటే చాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకే ఆయన విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడినట్టు తెలుస్తున్నది.

అన్నదాతల్లో అనుమానం

ఒకవైపు సాగునీరందక పంటలు ఎండుతున్నాయి. సాగునీటికోసం అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. మరోవైపు మన ప్రాజెక్టులను ఎండబెట్టి ఏపీకి నదీజలాలు తరలుతున్నాయి. ఈ దశలో కోదండరెడ్డితో సర్కారు కరువు పాట పాడటంపై అన్నదాతల్లో అనుమానం రేకెత్తిస్తున్నది. వాస్తవానికి నవంబర్, డిసెంబర్ మాసాల్లో రైతులు వరినాట్లు వేస్తారు. ఆ తర్వాత మొక్కజొన్న, వేరుశనగ విత్తనాలు వేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏదైనా సలహాలు, సూచనలు చేయాలనుకుంటే ఆ సమయంలోనే రైతులకు చెప్పాలి. కానీ పైరు పొట్ట దశకు వచ్చే సీజన్‌లో, మొక్కజొన్న గింజ పాలు పోసుకునే వేళ కోదండరెడ్డి వచ్చి పంటలు వేసుకోవద్దని సూచించడం సర్కారు బేలతనమేనని రైతులు అంటున్నారు. వరికి బోనస్, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పించుకోవడానికే ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని రైతులు అనుమానిస్తున్నారు.

కేసీఆర్‌పై కక్షతో చెరువులు ఎండబెట్టి..

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరిపై కాళేశ్వరం, కృష్ణా మీద భీమా, నెట్టెంపాడు, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులతో రిజర్వాయర్లు నింపి చెరువులకు నీళ్లు మళ్లించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టి, చెరువులను ఎండబెట్టిన ఫలితం.. రైతు అనుభవంలోకి వస్తున్నది. కుంగిన పిల్లర్లతో సంబంధం లేకుండా నీళ్లు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రిజర్వాయర్లను నింపకపోవడంలో వేసవి ఆరంభం కాక ముందే గ్రామాల్లో తీవ్రత ఎక్కువగా కనిపిస్తున్నది. వాగులు, బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నారు దశలోనే మూడు లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఫిబ్రవరి చివరి నాటికి మరో మూడు లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్టు తెలిసింది. సీజన్ ఆరంభంలోనే చెరువులు నింపి ఉంటే భూగర్భజలాలు పెరిగేవి. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు పడిపోతున్నట్టు అధికారులు చెప్పినట్టు తెలిసింది. ప్రధానంగా సాగునీరందక, విద్యుత్తు లేక బోర్లు, ఊటబావుల కింద పంటలు ఎండిపోతున్నట్టు అధికారులు నివేదించడంతో కోదండరెడ్డి ఆకస్మికంగా మీడియా ముందుకు వచ్చినట్టు తెలుస్తున్నది.

నాటికీ, నేటికీ పరిస్థితులపై రైతుల్లో చర్చ

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమయానికి కాళేశ్వరం నీళ్లు పారి చెరువులు నిండి బోరుబావుల్లో జల ఊరేదని సూర్యాపేట జిల్లా కర్విరాల కొత్తగూడెం రైతు సత్యనారాయణ చెప్పారు. కేసీఆర్‌పై కోపంతోనే చెరువులు ఎండబెట్టి, ఇప్పుడు పంట వేసుకోవద్దంటే ఎటుపోవాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలంలో సైతం చెరువులు, చెక్‌డ్యాంలు నిండి పంటలకు నీళ్లు అందాయని, ఆ రోజు నిండుగా పారిన కాల్వల్లో ఈ రోజు చుక్కనీరు పారడం లేదుని అదే జిల్లాలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మల్లేశం తన అనుభవాన్ని చెప్పారు.

కృష్ణా జలాలను తరలిస్తున్నా పట్టించుకోరా?

- చంద్రబాబు తొత్తుగా సీఎం రేవంత్ వ్యవహారం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నా నీటి కష్టాలా?
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను కూడా ఏపీ తరలించుకుపోతున్నా రేవంత్ సర్కార్ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మండిపడ్డారు. యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు తాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వారైనా నీటి బాధలు తప్పడం లేదని దుయ్యబట్టారు. పరిస్థితి ఇలాగేవుంటే రానున్న రోజుల్లో ఇంకా చాలా ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తంచేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తెలంగాణ వాటాను వాడుకునే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. 2002లో వేల ట్రాక్టర్లతో రైతులంతా కృష్ణా బరాజ్‌పై నిరసన వ్యక్తం చేశారని, ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి వస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. తెలంగాణ సమస్యలపై మాట్లాడే దమ్ము, ధైర్యం కాంగ్రెస్, బీజేపీకి లేవన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగు నీళ్ల కోసం రైతుల ధర్నా

పంటలు ఎండిపోతున్నాయని ఆందోళనకు దిగిన అన్నదాతలు

ముస్తాబాద్‌లో ఎర్రటి ఎండలో రోడ్డుపై బైఠాయింపు

నీటిపారుదల శాఖ అధికారుల తీరును నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లోని ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

ముస్తాబాద్, ఫిబ్రవరి 21 : సాగు నీళ్ల కోసం రైతులు ఆందోళనకు దిగారు. మల్లన్నసాగర్ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పెద్ద చెరువుకు వస్తున్న నీరు మరో మూడు ఫీట్లు పెరిగిన తరువాత దిగువన ఉన్న నక్క వాగుకు వదిలి పంటలను కాపాడాలని పలు గ్రామాల రైతులు శుక్రవారం ముస్తాబాద్‌లో ఎండలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. నక్కవాగు పరిసర గ్రామాలైన పోతుగల్, గన్నెవానిపల్లె, నర్సింహులతండా, మామిండ్లవారిపల్లె, నిమ్మలవారిపల్లె, తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామాల రైతులు తాము వేసిన వరి పంట నీళ్లు లేక వాడి పోతున్నదని, పొలం పగుళ్లు చూపుతున్నాయని, వెంటనే నీరందించకపోతే పశువుల మేతకు వదలాల్సి వస్తుందని వారం రోజులుగా అధికారులకు విన్నవిస్తున్నారు. దీనిపై నీటి పారుదల శాఖ అధికారులు శుక్రవారం ముస్తాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ముస్తాబాద్, పోతుగల్ పరిసర గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ముస్తాబాద్‌కు చెందిన నాయకులు, రైతులు మల్లన్నసాగర్ నుంచి ముస్తాబాద్ పెద్ద చెరువుకు వస్తున్న నీరు మరో మూడు ఫీట్లు పెరిగిన తరువాత దిగువకు వదలాలని పట్టుబట్టడంతో అధికారులు సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఆగ్రహించిన రైతులు సిద్దిపేట- కామారెడ్డి ప్రధాన రహదారిపైకి వచ్చి అధికారుల తీరును నిరసిస్తూ బైఠాయించారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో తహసీల్దార్ సురేశ్‌కుమార్ అక్కడికి రాగా, మల్లన్నసాగర్ నుంచి వచ్చే నీటిని దిగువకు వదిలి పంటలను కాపాడాలని రైతులు వేడుకున్నారు. వెంటనే తహసీల్దార్ నీటి పారుదలశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ముస్తాబాద్ పెద్ద చెరువులోకి మూడు రోజుల్లో ఎక్కువ నీరు వచ్చేలా చూస్తామని నీటిపారుదల శాఖ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

CISFలో కానిస్టేబుల్/ట్రేడ్స్‌మెన్-2024 నియామకం

కుక్, కోబ్లర్, టైలర్, బార్బర్, వాషర్-మ్యాన్, స్వీపర్, పెయింటర్, కార్పెంటర్, ఎలక్ట్రిషియన్, మాలి, వెల్డర్, చార్జ్ Mech & మోటార్ పంప్ అటెండ్ ట్రేడ్‌లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్) తాత్కాలిక ఉద్యోగాలను భర్తీ చేయుటకు పురుష మరియు మహిళ భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

02. ట్రేడ్ వారీగా కానిస్టేబుల్/ట్రేడ్స్‌మెన్ ఖాళీలు దిగువ తెలుపబడినవి, అవి ఏసమయంలోనైనా లేదా నియామక స్టేజ్‌లో పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

ఉద్యోగం/ట్రేడ్ పేరు	డైరెక్ట్			ESM	స్థూల మొత్తం
	పురుషులు	మహిళలు	మొత్తం		
కానిస్టేబుల్/కుక్	400	44	444	49	493
కానిస్టేబుల్/కోబ్లర్	07	01	08	01	09
కానిస్టేబుల్/టైలర్	19	02	21	02	23
కానిస్టేబుల్/బార్బర్	163	17	180	19	199
కానిస్టేబుల్/వాషర్-మ్యాన్	212	24	236	26	262
కానిస్టేబుల్/స్వీపర్	123	14	137	15	152
కానిస్టేబుల్/పెయింటర్	02	00	02	00	02
కానిస్టేబుల్/కార్పెంటర్	07	01	08	01	09
కానిస్టేబుల్/ఎలక్ట్రిషియన్	04	00	04	00	04
కానిస్టేబుల్/మాలి	04	00	04	00	04
కానిస్టేబుల్/వెల్డర్	01	00	01	00	01
కానిస్టేబుల్/చార్జ్ Mech	01	00	01	00	01
కానిస్టేబుల్/మోటార్ పంప్ అటెండ్	02	00	02	00	02
మొత్తం	945	103	1048	113	1161

పూర్తి వివరాల కొరకు 22-28 ఫిబ్రవరి 2025 తేదీ నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రచురించబడిన ప్రకటన/నోటిఫికేషన్‌ను చూడండి లేదా CISF వెబ్‌సైట్ **www.cisfrectt.cisf.gov.in** దర్శించండి.

CBC 19113/11/0012/2425

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బంజ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,

ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో: హైదరాబాద్ వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

M/s. గోదావరి ప్లైవుడ్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో

R.C.C. నం. 2/2013

ఇ-వేలం ద్వారా అసెట్లు/ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

గౌరవనీయ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్ వద్ద C.A.No.9/2024లో I.A.No.1/2024లో తేది: 08-01-2025 గల ఉత్తర్వులు ప్రకారం, కాగోరు కొనుగోలుదారులు నుండి **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక''**పై కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క దిగువ అసెట్లు/ఆస్తులు అమ్మకానికి సంబంధించి ఇ-టెండర్లు కోరబడుచున్నవి.

అసెట్లు/ఆస్తులు, రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం యొక్క వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

అసెట్లు/ఆస్తుల యొక్క లాట్ నం. మరియు వివరణ	రిజర్వు ధర (రూ.లక్షలలో)	బయానా (EMD) (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ.)
లాట్ నం.1: (షెడ్యూల్డ్ తెగల లేదా కేవలం షెడ్యూల్డ్ తెగల సభ్యులతో కూడిన రిజిస్టర్డ్ సొసైటీ కొరకు) ఎ.క.15.14 సెంట్లు భూమి (రంపచోడవరం గ్రామం మరియు తాలూకా వద్ద గల సర్వే నెం.128/1లో ఎ.క.10.62 సెంట్లు మరియు సర్వే నెం.128/2లో ఎ.క.0.27 సెంట్లు మరియు సిరిగిందలపాడు గ్రామం, రంపచోడవరం తాలూకా వద్ద సర్వే నెం.45/1లో ఎ.క.4.25 సెంట్లు)తోపాటు రంపచోడవరం మరియు సిరిగిందలపాడు గ్రామాలు, అల్లూరి సీతారామ రాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల భవనాలు మరియు సివిల్ పనులతో సహా. (పై ఆస్తి ఏజెన్సీ ఏరియా క్రింద కవర్ చేయబడినది)	585	58.5	60,000/-
లాట్ నం.2 : (సాధారణ ప్రజల కొరకు) రంపచోడవరం మరియు సిరిగిందలపాడు గ్రామాలు, రంపచోడవరం తాలూకా, అల్లూరి సీతారామ రాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) ఫ్యాక్టరీ ఆవరణ వద్ద గల మెషనరీ, ఫర్నీచర్ మరియు స్క్రాప్ మరియు టేక్ ప్లాంటేషన్ /టేకు చెట్లు.	38	3.8	20,000/-

గమనిక: i) 06-03-2025 & 07-03-2025 తేదీలలో ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం.మధ్య కంపెనీ(లిక్విడేషన్‌లో కలదు) యొక్క అసెట్లు/ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు.

ii) ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు టెండరుదారులు **అఫీషియల్ లిక్విడేటర్ అకౌంట్** అనగా **"EMD ACCOUNT"**, కరెంట్ అకౌంట్ **No.0207002100146966**, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ట్రూప్ బజార్, బ్యాంక్ స్ట్రీట